**మాల్దీవ్స్ అధ్యక్షుడిని ప్రధాన మంత్రి కలుసుకున్నారు (జూలై 25, 2025)**

జూలై 25, 2025

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు మాల్దీవ్స్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో మాలెలోని అధ్యక్ష కార్యాలయంలో భేటీ అయ్యారు. సమావేశానికి ముందు, అధ్యక్షుడు ముయిజ్జు ప్రధాన మంత్రికి స్వాగతం పలికారు మరియు రిపబ్లిక్ స్క్వేర్ వద్ద గౌరవ స్వాగతం అందించారు. ఈ సమావేశం సౌహార్దపూర్వక వాతావరణంలో మరియు ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన స్నేహభావానికి నిదర్శనంగా జరిగింది

2. గొప్ప ఆతిథ్యం అందించిన ఆయనకు మరియు ఆయన ప్రతినిధి బృందానికి ప్రధాన మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు మరియు మాల్దీవ్స్ యొక్క 60వ స్వాతంత్ర వార్షికోత్సవ సందర్భంగా మరియు ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు స్థాపించబడిన 60 సంవత్సరాలు అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

3. ప్రజల మధ్య సంబంధాల ఆధారంగా అనేక శతాబ్దాలుగా స్థాపించబడిన లోతైన స్నేహ బంధాలు మరియు విశ్వాసం గురించి ఇరు దేశాల నాయకులు మాట్లాడుకున్నారు.  అక్టోబర్ 2024 లో మాల్దీవ్స్ అధ్యక్షుని భారతదేశ పర్యటన సమయంలో ఆమోదించబడ్డ 'సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' కోసం భారతదేశం-మాల్దీవ్స్ ఉమ్మడి దృక్పథాన్ని అమలు చేయడంలో పురోగతిని కూడా  ఇరువురు నాయకులు సమీక్షించారు.  తమ "నైబర్‌హుడ్ ఫస్ట్" మరియు విజన్ మహాసాగర్ విధానాలకు అనుగుణంగా మాల్దీవ్స్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.  ఏవైనా సంక్షోభాలను ఎదుర్కోవడంలో మాల్దీవ్స్‌కు మొదటి సహాయం అందించే భారతదేశం యొక్క నిబద్ధతను అధ్యక్షుడు ముయిజ్జు ప్రశంసించారు. అభివృద్ధి భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల మద్దతు, సామర్థ్య నిర్మాణం, వాతావరణ చర్య మరియు ఆరోగ్యం రంగాలలో సహకారంపై ఇద్దరు నాయకులు చర్చించారు.  రక్షణ మరియు సముద్ర భద్రతా సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు మరియు ఈ విషయంలో, కొలంబో భద్రతా సమావేశం కింద రెండు దేశాల మధ్య సహకారాన్ని గుర్తు చేసుకున్నారు.

4. రెండు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని కూడా ఇద్దరు నాయకులు సమీక్షించారు. ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఇరు దేశాల కోసం కొత్త అవకాశాలను తెరుస్తుందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. రెండు దేశాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రయోజనాన్ని ఉపయోగించాలి అని పేర్కొంటూ ముఖ్యంగా పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, UPI వినియోగం, రూపే కార్డ్ అంగీకారం మరియు స్థానిక కరెన్సీలలో వాణిజ్యంపై ఇటీవలి అవగాహనలను ఆయన స్వాగతించారు. దేశాల మధ్య సన్నిహిత అభివృద్ధి భాగస్వామ్యం ఇప్పటికే బలంగా ప్రజల మధ్య సంబంధాలకు కొత్త విలువను జోడిస్తోందని ఇద్దరు నాయకులు ప్రముఖంగా పేర్కొన్నారు.

5. దక్షిణార్థ దేశాల భాగస్వాములుగా వాతావరణ మార్పు, పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడం, విపత్తు ప్రమాదం తగ్గింపు మరియు గ్రహం మరియు దాని ప్రజల ప్రయోజనాల కోసం వాతావరణ శాస్త్రం వంటి అంశాలపై తాము కృషి చేయడం కొనసాగిస్తాము అని ఇరువురు నాయకులు పేర్కొన్నారు.

6. పహల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించినందుకు, ఉగ్రవాదంపై పోరాడటంలో భారతదేశానికి సంఘీభావం అందించినందుకు ప్రధానమంత్రి అధ్యక్షుడు ముయిజ్జుకు ధన్యవాదాలు తెలిపారు.

7. ఫిషరీస్ మరియు అక్వాకల్చర్, వాతావరణ శాస్త్రం, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, UPI, ఇండియన్ ఫార్మాకోపియా రంగాలలో మరియు రాయితీతో కూడిన లైన్ ఆఫ్ క్రెడిట్ కోసం ఇద్దరు నాయకుల సమక్షంలో 6 MOUలు మార్చుకోబడ్డాయి. మాల్దీవ్స్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర కార్యకలాపాలకు మద్దతుగా కొత్త లైన్ ఆఫ్ క్రెడిట్ ₹4850 కోట్లు [సుమారు USD 550 మిలియన్] అందిస్తుంది. ఇప్పటికే ఉన్న LOCల కోసం ఒక సవరణ ఒప్పందం కూడా మార్చుకోబడింది. ఇది మాల్దీవ్స్ యొక్క వార్షిక రుణ రీపేమెంట్ బాధ్యతలను 40% తగ్గిస్తుంది [USD 51 మిలియన్ నుండి 29 మిలియన్ వరకు]. ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం యొక్క సూచన నిబంధనలను కూడా ఇరు పక్షాలు మార్చుకున్నాయి.

8. ఇద్దరు నాయకులు అడ్డు నగరంలో రోడ్లు మరియు డ్రైనేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ మరియు ఇతర నగరాల్లో 6 అధిక ప్రభావం కలిగిన కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. మాల్దీవ్స్

నేషనల్ డిఫెన్స్ ఫోర్స్ మరియు ఇమిగ్రేషన్ అథారిటీల కోసం 3,300 సోషల్ హౌసింగ్ యూనిట్లు మరియు 72 వాహనాలను ప్రధాన మంత్రి అప్పగించారు.

9. ప్రధానమంత్రి మాల్దీవ్స్ ప్రభుత్వానికి ఆరోగ్య మైత్రి హెల్త్ క్యూబ్ [BHISHM] సెట్ల రెండు యూనిట్లను కూడా అప్పగించారు.  క్యూబ్‌లో భాగంగా ఉన్న అత్యాధునిక మెడికల్ ఎక్విప్‌మెంట్‌తో ఇది 200 మంది క్షతగాత్రులకు వైద్య సహాయం అందించగలదు మరియు ఇందులో 72 గంటల వరకు ఆరుగురు వైద్య సిబ్బందికి మద్దతు ఇచ్చే ఇన్-బిల్ట్ మద్దతు వ్యవస్థ ఉంది.

10.  ప్రకృతిని కాపాడటానికి వారి లోతైన నిబద్ధతకు అనుగుణంగా ఇరు నాయకులు భారతదేశం యొక్క "ఏక్ పేడ్ మా కే నామ్" [ప్లాంట్ ఫర్ మదర్] మరియు మాల్దీవ్స్ యొక్క "5 మిలియన్ ట్రీ ప్లాంటేషన్" క్యాంపెయిన్‌లో భాగంగా మామిడి మొక్కలను నాటారు.

11. మాల్దీవ్స్ మరియు ఆ దేశ ప్రజలకు వారి అవసరాలు మరియు ప్రాధాన్యతల ప్రకారం, మరియు హిందూ మహాసముద్ర ప్రాంతం యొక్క శాంతి, పురోగతి మరియు శ్రేయస్సు కోసం భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

**మాలె**

**జూలై 25, 2025**